భాస్కర శతకము

భాస్కరశతకము

పబ్లిషర్సు :

రాఘవరామ్ అండ్ కో.,

బుక్సెల్లర్సు అండ్ స్టేషనర్సు, బెజవాడ.

ఆంధ్రవాణీ ప్రెస్, బెజవాడ.

వెల ఒక అణా

శ్రీరామాయ నమః

శ్రీ శారదాంబాయై నమః

భాస్కర శతకము

శ్రీగలభాగ్యశాలిఁ గడు
జేరఁగవత్తురు తారుదారె దూ
రాగమనప్రియాసమున
కాదట నోర్చియునైన నిల్వ ను
ద్యోగముచేసి రత్ననిల
యుండనికాదె సమస్తవాహినుల్
సాగరుఁ జేరుటెల్ల ముని
సన్నుత మద్గురుమూర్తి భాస్కరా!

ఉ॥ అంగన నమ్మరాదు తనయంకెకురాని మహాబలాఢ్యు వే
భంగుల మాయలొడ్డి చెఱుపం దలపెట్టు వివేకియైన సా
రంగధరుం బదంబులు కరంబులు గోయఁగఁజేసెఁ దొల్లి చి
త్రాంగియనేకముల్నుడువరానికుయుక్తులుపన్ని భాస్కరా.

ఉ॥ అక్కఱపాటు వచ్చుసమ♦యంబునఁజుట్టములొక్కరొక్కరి
న్మక్కువ నుద్ధరించుటలు ♦ మైత్రికిఁజూడఁగ యుక్తమేసుమీ
యొక్కట నీటిలో మెరక ♦ నోడలబండ్లును బండ్ల నోడలున్
దక్కఁగవచ్చుచుండుట ని♦దానముగాదె తలంపభాస్కరా !

చ॥ అడిగినయట్టి యాచకుల♦యాశ లెఱుంగక లోభవర్తియై
కడపిన ధర్మదేవత యొ♦కానొకయప్పుడు నీదు వాని క
య్యెడలనదెట్లు పాలు తమ♦కిచ్చునె యెచ్చటనైన లేగల
న్గుడువఁగనీనిచోఁ గెరలి ♦ గోవులు తన్నునుగాక భాస్కరా!

చ॥ అతిగుణహీనలోభికిఁ బ♦దార్థముగల్గిన లేకయుండినన్
మితముగఁగాని కల్మిగల♦మీఁదటనైన భుజింపఁ డింపుగా
సతమని నమ్ము దేహమును ♦ సంపద; నేఱులు నిండిపాఱినన్
గతుకఁగజూచుఁగుక్కతన♦కట్టడమీఱక యెందుభాస్కరా !

చ॥ అదను దలంచికూర్చిప్రజ♦నాదరమొప్ప విభుఁడుకోరినన్
గదిసి పదార్థ మిత్తు రటు♦కానక వేగమె కొట్టి తెండనన్
మొదటికిమోసమౌఁబొదుగు♦మూలముగోసిన బాలుకల్గునే
పిదికినఁగాక భూమిఁబశు♦బృందమునెవ్వరికైనభాస్కరా !

చ॥ అనఘునికైనఁ జేకుఱు న♦నర్హునిగూడి చరించునంతలో
మనమెఱియంగ నప్పు డవ♦మానము కీడు ధరిత్రియందునే
యనువుననైనఁదప్పవు య♦థార్థము తా నదియెట్లులన్నచో
నినుమునుగూర్చి యగ్ని నల♦యింపదెసమ్మెటపెట్లుభాస్కరా!

చ॥ అలఘుగుణప్రసిద్ధుఁ డగు ♦ నట్టిఘనుం డొకడిష్టుఁడై తనున్
వలచి యొకించు కేమిడిన♦వానికి మిక్కిలి మేలుచేయుఁగాఁ
దెలిసి కుచేలుఁ డొక్కకొణి♦దెండటుకుల్ దనకిచ్చినన్మహా
ఫలదుఁడుకృష్ణుఁడత్యధిక♦భాగ్యములాతనికీఁడె? భాస్కరా!

చ॥ అవనివిభుండు నేరుపరి♦యై చరియించినఁ గొల్చువార లె
ల్లవగుణు లైననేమి పను♦లన్నియుఁ జేకుఱు వారిచేతనే
ప్రవిమలనీతిశాలియగు♦రామునికార్యము మర్కటంబులే
తవిలియొనర్పవే జలధి♦దాటిసురారులఁద్రుంచిభాస్కరా! 9

ఉ॥ ఆదరమింత లేక నరుఁ ♦ డాత్మబలోన్నతి మంచివారికిన్
భేదము చేయుటం దనదు ♦ పేర్మికిఁగీడగు మూలమెట్లమ
ర్యాదహిరణ్యపూర్వకశి♦పన్ దనుజుండుగుణాఢ్యుఁడైన ప్ర
హ్లాదునకెగ్గుచేసి ప్రళ♦యంబునుబొందఁడెమున్ను భాస్కరా!

ఉ॥ ఆరయ నెంతనేరుపరి♦యైన చరియించినవాని దాపునన్
గౌరవమొప్పఁగూర్చు నుప♦కారి మనుష్యుఁడు లేక మేలుచే
కూరదదెట్లు? హత్తుగడ♦గూడునె చూడఁ బదాఱువన్నె బం
గారములోననైన వెలి♦గారము కూడకయున్న భాస్కరా!

ఉ॥ ఈక్షితి నర్థకాంక్ష మది♦నెప్పుడు పాయక లోకులెల్ల సం
రక్షకుఁడైన సత్ప్రభుని♦రాకలఁ గోరుదు రెందు జంద్రికా
పేక్షఁజెలంగి చంద్రుఁ డుద♦యించువిధంబునకై చకోరపుం
బక్షులు చూడవేయెదుర♦పారముదంబునుబూని భాస్కరా!

ఉ॥ ఈజగమందుఁ దా మనుజుఁ♦డెంతమహాత్మకుఁడైన దైవమా
తేజముతప్పఁజూచునెడఁ♦దిమ్మరి కోల్పడు నెట్లనన్మహా
రాజకుమారుఁడై నరఘు♦రాముఁడుగాల్నడఁ గాయలాకులు
న్భోజనమై తగన్వనికిఁ♦బోయి చరింపఁడె మున్ను భాస్కరా!

చ॥ ఉరుకరుణాయుతుండుసమ♦యోచితమాత్మఁదలంచియుగ్ర
తాఁ, బరుషతఁజూపినన్ఫలము♦గల్గుటతథ్యముగాదెయంబుదం
బురిమినయంతనేకురియ♦కుండునె వర్షము లోకరక్షణ
స్థిరతరపౌరుషంబున న♦శేషజనంబు లెఱుంగ భాస్కరా!

ఉ॥ ఉరుగుణవంతుఁ డొడ్లు తన ♦ కొండపకారముసేయునప్పుడుం
బరహితమే యొనర్చు నొక♦పట్టుననైనను గీడుఁజేయఁగా
నెఱుఁగఁడు నిక్కమేకద య♦దెట్లనఁగవ్వముబట్టి యంతయుం
దరువఁగఁజొచ్చినంబెరుగు♦తాలిమినీయదె? వెన్న భాస్కరా!

చ॥ ఉరుబలశాలినంచుఁ దను♦నొల్లని యన్యపతివ్రతాంగనా
సురతముఁగోరెనేని కడ♦సుమ్మది భూతికిఁ బ్రాణహానియౌ
శిరములుగూల రాఘవుని♦చే దశకంఠుఁడు ద్రుంగిపోవఁడే
యెఱుఁగకసీతకాసపడి♦యిష్టుల భృత్యులఁగూడి భాస్కరా!

ఉ॥ ఊరకవచ్చుఁ బాటుపడ♦కుండిననైన ఫలం బదృష్ట మే
పారఁగఁగల్గు వానికిఁ బ్ర♦యాసమునొందిన దేవదానవుల్
వార లటుండఁగా నడుమ♦వచ్చిన శౌరికిఁ గల్గెగాదె శృం
గారపుఁబ్రోవులక్ష్మియును ♦ గౌస్తుభరత్నము రెండు భా. 17

ఉ॥ ఊరకసజ్జనుం డొదిఁగి♦యుండినన్నైన దురాత్మకుండు ని
ష్కారణ మోర్వలేక యప♦కారముచేయుట వాని విద్యగాఁ
చీరలు నూరుటంకములు ♦ చేసెడివైనను బెట్టె నుండఁగాఁ
జేరి చినింగిపోఁగొఱుకు♦చిమ్మట కేమిఫలంబు భాస్కరా! 18

ఉ॥ ఎట్టుగఁ బాటుపడ్డ నొక♦యించుక ప్రాప్తములేక వస్తువుల్
పట్టుపడంగనేరవు ని♦బద్ధ; సురావళిఁగూడి రాక్షసుల్
గట్టు పెకల్చి పాల్కడలిఁ ♦ గవ్వముచేసి మథించి రంతయున్
వెట్టియెగాక యేమనుభ♦వించిరివారమృతంబు భాస్కరా! 19

చ॥ ఎడపక దుర్గనుం డొరుల♦కెంతయుఁ గీడొనరించుఁ గాని యే
యెడలను మేలుసేయఁ డొక♦యించుకయైనను, జీడపుర్వుదాఁ
జెడఁదిను నింతెకాక పుడి♦సెండు జలంబిడి పెంపనేర్చునే
పాడవగుచున్న పుష్పఫల♦భూరుహమొక్కటినైన భాస్కరా!

ఉ॥ ఎడ్డెమనుష్యుఁ డేమెఱుఁగు♦నెన్నిదినంబులు గూడియుండినన్
దొడ్డగుణాఢ్యునందుఁగల♦తోరపువర్తనలెల్లఁ బ్రజ్ఞ చే
ర్పడ్డవివేకరీతి, రుచి♦పాకము నాలుకగా కెఱుంగునే ?
తెడ్డది కూరలోఁగలయఁ♦ద్రిమ్మరుచుండినన్నైన భాస్కరా!

ఉ॥ ఎప్పుడదృష్టతామహిమ ♦ యించుకపాటిలు నప్పుడింపుసొం
పొప్పుచునుండుఁగాక యది♦యొప్పనిపిమ్మటరూపుమాయుఁ
గా, నిప్పుననంటియున్న యతి♦నిర్మలినాగ్నిగురుప్రకాశముల్
దప్పిననట్టిబొగ్గునకుఁ♦దానలుపెంతయుఁబుట్టు భాస్కరా! 22

ఉ॥ ఏగతిఁ బాటుపడ్డఁ గల♦దే భువి నల్పునకున్ సమగ్రతా
భోగము భాగ్యరేఖఁ గల♦పుణ్యునకుంబలె భూరిసత్త్వసం
యోగమదేభకుంభయుగ♦ళోత్థితమాంసము నక్కకూన కే
లాగు ఘటించు? సింహము ద♦లంచినఁ జేకుఱుఁగాక భాస్కరా!

ఉ॥ ఏడ ననర్హుఁ డుండు నట♦ కేఁగు ననర్హుఁడు, నర్హుఁ డున్నచోఁ
జూడఁగ నొల్లఁ, డెట్లన సు♦శుద్ధగుణస్థితి నీఁగ ఘ్రాయముం
గూడినపుంటితేనె నిలువ♦ గోరినయట్టులు నిల్వనేర్చునే
పూడిద వెట్టి నన్నుదుటి♦చొక్కపుఁ♦గస్తురిమీఁద భాస్కరా!

ఉ॥ ఏల సమస్తవిద్యల నొ♦కించుక భాగ్యము గల్గియుండినన్
జాలు ననేకమార్గముల ♦ సన్నుతి కెక్కు; న దెట్లొకో యనన్
ఱాలకు నేడ విద్యలు తి♦రంబుగ దేవరరూపు చేసినన్
వ్రాలి నమస్కరించి ప్రస♦వంబులు వెట్టరె మీఁద భాస్కరా!

ఉ॥ ఒక్కఁడె చాలు నిశ్చలబ♦లోన్నతుఁ డెంతటికార్యమైన దాఁ
జక్కనొనర్పఁ, గౌరవు ల♦సంఖ్యులు పట్టిన ధేనుకోటులం
జిక్కఁగనీక తత్ప్రబలసే♦న ననేకశిలీముఖంబులన్
మొక్కపడంగఁ జేసి తుద♦ముట్టఁడె యొక్క కిరీటి భాస్కరా!

ఉ॥ కట్టడఁ దప్పి తాము చెడు♦కార్యముఁ జేయుచునుండిరేనిఁ దోఁ
బుట్టినవారినైన విడిపోవుట కార్యము; దుర్మదాంధ్యముం
దొట్టినరావణాసురుని♦తో నెడబాసి విభీషణాఖ్యుఁ డా
పట్టున రాముఁ జేరి చిర♦పట్టముఁ గట్టుకొనండె భాస్కరా!

ఉ॥ కట్టడ యైనయట్టి నిజ•కర్మము చుట్టుచు వచ్చి యేగతిం
బెట్టునొ పెట్టిన ట్లనుభ•వింపకతీరదు, కాళ్లుమీఁదుగాఁ
గిట్టక వ్రేలుఁడుంచుఁ దల•క్రిందుగఁ గట్టిరె యెవ్వరైన నా
చెట్టున గబ్బిలంబులకుఁ • జేరినకర్మముగాక భాస్కరా! 28

ఉ॥ కట్టడలేని కాలమునఁ • గాదు శుభంబొరు లెంతవారు చే
పట్టిననైన మర్త్యునకు • భాగ్యము రాదను టెల్లఁ గల్ల కాఁ;
బెట్టనిపల్కునన్ దశర•థేశవసిష్ఠులు రామమూర్తికిన్
బట్టముఁ గట్టఁగోరి రది • పాయక చేకుఱె నోటు భాస్కరా!

ఉ॥ కానక చేరఁ బోలఁ డతి•కర్ముఁడు నమ్మిక లెన్ని చేసినం
దా నదినమ్మి వానికడ•డాయఁగఁబోయిన హానివచ్చు న
చ్చో నది యెట్లనంగొఱఁకు•చూపుచునొడ్డినబోను మేలుగా
బోనని కానకాసపడి•పోవుచుఁగూలదె కొక్కు భాస్కరా!

ఉ॥ కానిప్రయోజనంబు సమ•కట్టదు తా భువి నెంతవిద్యవాఁ
డైనను దొడ్డరాజుకొడు•కైన నదెట్లు మహేశుపట్టి వి
ద్యానిధి సర్వవిద్యలకుఁ•దానె గురుండు వినాయకుండు దాఁ
నేనుఁగురీతినుండియు న•దేమిటికాఁడఁడు పెండ్లి? భాస్కరా!

ఉ॥ కామితవస్తుసంపదలు • గల్గు ఫలంబొరు లాసపడ్డచో
నేమియుఁ బెట్టఁడేని సిరి•యేటికి నిష్ఫల మున్నఁబోయినన్
బ్రామికపడ్డ లోకులకుఁ • బండఁగ నేమది యెండిపోవఁగా
నేమిఫలంబు చేఁదు విడ•దెన్నటికైన ముసిండి భాస్కరా!

ఉ॥ కారణమైన కర్మములు ♦ కాక దిగంబడ వెన్ని గొందులం
దూఱిన నెంతవారలకుఁ; ♦ దొల్లి పరీక్షితు శాపభీతుఁడై
వారిధి నొప్పు నుప్పరిగ ♦ పైఁ బదిలంబుగ డాఁగియుండినం
గ్రూరభుజంగదంతహతిఁ ♦ గూలఁడె లోకులెఱుంగ భాస్కరా!

చ॥ కులమున నక్కడక్కడన కుంతిరథాప్తకుఁ డొక్కఁ డొక్కఁడే
కలిఁగెడుఁ గాక పెందఱుచుఁ ♦ గల్గఁగ నేరరు, చెట్టుచెట్టునన్
గలుఁగఁగ నేర్చునే గొడుగు ♦ కామలు మూడఁగ నాడనాడనిం
పలరఁగ నొక్కొటొక్కటిన ♦ యంబునఁ జేకుఱుఁ గాక భా.

ఉ॥ క్రూరమనస్కులౌ పతులఁ ♦ గొల్చి వసించిన మంచివారికిన్
వారిగుణంబె పట్టి చెడు ♦ వర్తన వాటిలు, మాధురీజలో
ధారలు గౌతమీముఖమ ♦ హానదు లంబుధిఁ గూడినంతనే
క్షారముఁ జెందవే మొదలి ♦ కట్టడలన్నియుఁ దప్పి భాస్కరా!

ఉ॥ గిట్టుట కేడఁ గట్టడలి ♦ ఖించిన నచ్చటఁగాని యొండుచోఁ
బుట్టదు చావు; జానువుల ♦ పున్కలనూడిచి కాశిఁ జావఁ గా
ల్గట్టినశూద్రికున్ భ్రమలఁ ♦ గప్పుచుఁ దద్విధి గుజ్జమాచు నా
ట్టనఁగొంచు మజ్జికడఁ ♦ బ్రాణము దీసెగదయ్య భా.

ఉ॥ ఘనబలసత్త్వ మచ్చుపడఁ ♦ గల్గినవానికి హాని లేనిచోఁ
దనదగు సత్త్వమే చెఱుచుఁ ♦ దన్ను? నదెట్లన, నీరులావుగాఁ
గనువసియించినన్ జెఱువు ♦ కట్టకు సత్త్వముచాలకున్నచోఁ
గనుమలు పెట్టి నట్టనడి ♦ గండి తెగంబడకున్నె భాస్కరా!

చ॥ ఘనుఁడగునట్టివాఁడు నిజ♦కార్యసముద్ధరణార్థమై మహిం
బనివడి యల్పమానవుని ♦ ప్రార్థనఁజేయుట తప్పుగాదుగా;
యనఘతఁగృష్ణజన్మమున ♦ నావసుదేవుఁడుమీఁదటెత్తుగాఁ
గనుఁగొనిగానివానికడ♦కాళ్ళకుమ్రొక్కఁడెనాఁడుభాస్కరా!

చ॥ ఘనుఁ డొకవేళఁ గీడ్పడినఁ♦గ్రమ్మఱ నాతనిలేమి నాపఁగాఁ
గనుగొన నొక్కసత్ప్రభువు♦గాక నరాధములోపరెందఱుం
బెనుఁ జెఱు వెండినట్టితఱిఁ ♦ బెల్లునమేఘుఁడుగాక నీటితోఁ
దనుపఁదుపారముల్ శతశ♦తంబులుచాలునటయ్యభాస్కరా!

ఉ॥ చంద్రికళావతంసుకృప♦చాలనినాఁడు మహాత్ముఁడైనఁ దా
సాంద్రవిభూతిబాసి యొక♦జాతివిహీనునిగొల్చియుంట యో
గీంద్రనుతాంఘ్రిపద్మ! మతి♦హీనతనొందుట కాదుగా హరి
శ్చంద్రుఁడు వీరబాహుని ని♦జంబుగఁగొల్వఁడె నాఁడు భా.

ఉ॥ చక్కఁదలంపఁగా విధివ♦శంబున నల్పునిచేతనైనఁ దా
జిక్కి యవస్థలంబొరలుఁ ♦ జెప్పఁగరానిమహాబలాఢ్యుఁడు
న్మిక్కిలి సత్త్వసంపదల♦మీఱిన గంధగజంబు మావటీఁ
డెక్కియదల్చికొట్టికుది♦యించిననుండదెయోర్చిభాస్కరా!

చ॥ చదు వది యెంతకల్గిన ర♦సజ్ఞత యించుకచాలకున్న నా
చదువునిరర్థకంబు గుణ♦సంయుతులెవ్వరుమెచ్చ రెచ్చటం
బదనుగ మంచికూర నల ♦ పాకముచేసిననైన నందు నిం
పొదవెడు నుప్పులేక రుచి♦పుట్టఁగనేర్చునటయ్య భాస్కరా!

ఉ॥ చాలఁ బవిత్రవంశమున ♦ సంజనితుం డగునేని యెట్టిదు
శ్శీలునినైన దత్కులవి♦శేషముచే నొకపుణ్యుఁ డెంతయున్
దాలిమి నుద్ధరించును సు♦ధానిధిఁ బుట్టఁగఁ గాదె శంభుఁ డా
హాలహలానలంబుఁ గళ♦మందు ధరించుట పూని భాస్కరా!

ఉ॥ చేరి బలాధిపుం డెఱిఁగి♦ చెప్పిన కార్యము చేయకుండినన్
బారము ముట్టలేఁ డొకని♦పంబునఁ దాఁ జెడు నెట్టిధన్యుఁడు
నోర్బరక పాండుపుత్త్రులకు ♦ భూస్థలిభాగము పెట్టుమన్న కం
సారిని గాకుచేసి చెడఁ♦డా యెనె కౌరవభర్త భాస్కరా!

ఉ॥ చేసిన దుష్టచేష్ట నది ♦ చెప్పక నేర్పునఁ గప్పిపుచ్చి తా
మూసినయంతటన్ బయలు♦ముట్టకయుండ దదెట్లు రాగిపైఁ
బూసిన బంగరుం జెదరి♦పోవఁగ డంగిన నాఁడు నాటికిన్
దాసినరాగి గానఁబడ♦దా జనులెల్ల నెఱుంగ భాస్కరా!

చ॥ తగిలి మదంబుచే నెదిరిఁ ♦ దన్ను నెఱుంగక దొడ్డవానితోఁ
బగఁగొనిపోరుటెల్ల నతి♦పామరుఁడై చెడు టింతెకాక తా
నెగడి జయింపనేరఁ డది♦నిక్కము తప్పదు; ధాత్రిలోపల
న్దగి యొకకొండతోఁ దగరు ♦ దీకొని తాఁకిననేమి భాస్కరా!

చ॥ తడవఁగరాదు దుష్టగుణుఁ♦దత్వ మెఱుంగక యెవ్వరైన నా
చెడుగుణ మిట్లు వల్వదని♦చెప్పినఁ గ్రక్కునఁ గోపచిత్తుఁడై
కడుఁ దెగఁజూచుఁగా మఱుఁగ♦కాఁగిన తైలము నీటిబొట్టుపైఁ
బడునెడ నాక్షణం బెగసి ♦ భగ్గునమండక యున్నె భాస్కరా!

చ॥ తనకు ఫలంబు లేదని మొదం దలపోయఁడు కీర్తిఁగోరు నా
ఘనగుణశాలి లోకహితకార్యము మిక్కిలి భారమైన మే
లనుకొనుఁ బూను; శేషుఁడు సహస్రముఖంబుల గాలిఁ గ్రోలి తా
ననిశము మోవఁడే మఱి మహాభరమైన ధరిత్రి భాస్కరా!

చ॥ తనకు నదృష్టరేఖ విశదంబుగఁ గల్గినఁగాని లేనిచో
జనునకు నెయ్యెడన్ బరులసంపదవల్ల ఫలంబు లేదుగా
కనుఁగవ లెస్సఁగాఁ దెలివి గల్గినవారికిఁ గాక గ్రుడ్డికిన్
కనుపడునెట్లు వెన్నెలలు గాయఁగ నందొకరూపు భాస్కరా!

ఉ॥ తాలిమితోడుతం దగవుతప్పక నేర్పరి యొప్పుఁ దప్పులం
బాలన సేయుఁగాక కట నుపాయవిహీనుఁడు సేయనేర్చునే?
పాలను నీరు నేఱుపఱుపంగ మరాళ మెఱుంగుఁగాని మా
ర్జాల మెఱుంగునే తదురుచారురసజ్ఞతఁ బూన భాస్కరా!

ఉ॥ తాలిమితోడఁ గూరిమిఁ గృతఘ్నున కెయ్యెడనుత్తమోత్తము
ల్మేలొనరించినన్ గుణము మిక్కిలి కీడగుఁ బాముపిల్లకున్
బాలిడి పెంచిన న్విషము పాయఁగనేర్చునె దానికోఱలం
జాలఁగ నంతకంత కొకచాయను హెచ్చునుగాక భాస్కరా!

చ॥ తెలియని కార్యమెల్లఁ గడతేర్చుట కొక్కవివేకిఁ జేకొనన్
వలయునతండె నదిద్దుకొనవచ్చుఁ బ్రయోజనమాంద్యమేమియు
న్గలుగదు ఫాలమందుఁ దిలకం బిడునప్పుడు చేత నద్దమున్
గలిగినఁ జక్కజేసికొనుఁ గాదె నరుం డది చూచి భాస్కరా!

ఉ॥ దక్షుఁడు లేనియింటికిఁ బదార్థము వేఱొకచోటనుండి వే
లక్షలు వచ్చుచుండినఁ బలాయనమైచనుఁ గల్లగాదు, ప్ర
త్యక్షము వాఁగులు న్వఱదలన్నియువచ్చిన నీరునిల్చునే
యక్షయమైనగండి తెగినట్టితటాకములోన భాస్కరా! 53

ఉ॥ దానపరోపకారగుణధన్యత చిత్తములోన నెప్పుడున్
లేని వివేకశూన్యునకు లేములు వచ్చినవేళ, సంపదల్
పూనినవేళ నొక్కసరిపోలును జీకున కర్థరాత్రియం
దైన నదేమి పట్టపగలైన నదేమియు లేదు భాస్కరా! 54

ఉ॥ దానము సేయఁగోరిన వదాన్యున కీయఁగ శక్తిలేనిచో
నైనఁ బరోపకారమునకై యొకదిక్కునఁ దెచ్చియైన నీఁ
బూనును మేఘుఁడంబుధికిఁ బోయిజలంబులఁ దెచ్చియీయఁడే
వాన సమస్తజీవులకు వాంఛిత మింపెసలార భాస్కరా!

ఉ॥ దానముచేయనేరని యధార్మికుసంపద యుండియుండియున్
దానెపలాయనంబగుట తథ్యము; బూరుగుమ్రానుగాచినన్
దానిఫలంబు లూరక వృథా పడిపోవవె యెండి గాలిచేఁ
గానలలోన నేమిటికిఁ గాక యభోజ్యములౌట భాస్కరా! 56

చ॥ నడవక చిక్కి లేమియగునాఁడు నిజోదరపోషణార్థమై
యడిగి భుజించుటల్నరులకారయ వ్యంగ్యముకాదు పాండవు
ల్గడుబలశాలులేవురు నఖండవిభూతిఁదొలంగి భైక్ష్యముల్
గుడువరె యేకచక్రపురిఁ గుంతియుఁ దా నొకచోట భా.

చ॥ నుడువులనేర్చుచాలనిమ♦నుష్యుఁ డెఱుంగక తప్పనాడినన్
గడుఁగృపతోఁ జెలంగుదురు♦కాని యదల్పరు తద్జ్ఞులెల్లఁద
ప్పడుగులువెట్టుచున్నడచు♦నప్పుడు బాలునిముద్దుసేయఁగాఁ
దొడగుదు రింతెకాని పడఁ♦ద్రోయుదురే యెవరైన భా.

ఉ॥ నేరిచి బుద్ధిమంతుఁ డతి♦నీతివివేకముఁ దెల్పినం జడం
గారణమున్న వాని కది♦ కైకొనఁగూడదు నిక్కమే దురా
చారుఁడురావణాసురుఁ డ♦సహ్యమునొందఁడెచేటుకాలముం
జేరువయైననాఁడు నిర♦సించి విభీషణుబుద్ధి భాస్కరా! 59

చ॥ నొగిలినవేళ నెంతటిఘ♦నుండును ద న్నొక రొక్కనేర్పుతో
నగపడి ప్రోదిసేయక త♦నంతట బల్మికిరాఁడు నిక్కమే
జగమున నగ్నియైనఁ గడు♦సన్నగిలంపడియున్న నింధనం
బెగయఁగఁద్రోచి యూదక మ♦ఱెట్లు రవుల్కొననేర్చు భా.

ఉ॥ పండితులైనవారు దిగు♦వం దగనుండఁగ నల్పుఁడొక్కఁ డు
ద్దండతఁ బీఠమెక్కిన బు♦ధప్రకరంబుల కేమియెగ్గగున్?
గొండొకకోఁతిచెట్టుకొన♦కొమ్మలనుండఁగఁ గ్రింద గండభే
రుండమదేభసింహనికు♦రుంబము లుండవె? చేరి భాస్కరా!

ఉ॥ పట్టుగనిక్కుచు న్మదముఁ♦బట్టి మహాత్ములఁ దూలనాడినం
బట్టినకార్యముల్ చెడును♦బ్రాణముపోవు నిరర్థదోషముల్
పుట్టు మహేశుఁగాదని కు♦బుద్ధినొనర్చిన యజ్ఞతంత్రము
ల్మట్టకపోయి దక్షునికి♦మోసమువచ్చెగదయ్య భాస్కరా!

చ॥ పరహితమైనకార్య మతి • భారముతోడిదియైనఁ బూను స
త్పురుషుఁడులోకముల్పొగడఁ • బూర్వమునందొక కాలవర్షము
ల్గురియఁగఁ జొచ్చిన న్గడిసి • గొబ్బున గోజనరక్షణార్థమై
గిరి నొక కేల నెత్తెనట • కృష్ణుఁడు ఛత్రముభాతి భాస్కరా!

చ॥ పలుచనిహీనమానవుఁడు • పాటిదలంపక నిష్ఠురోక్తులన్
బలుకుచునుండుఁగానిమతి • భాసురుఁడైనగుణప్రపూర్ణుఁడ
ప్పలుకులఁబల్కఁబోవఁడు ని • బద్ధిగ నెట్లన వెల్తికుండ దాఁ
దొలఁకుచునుండుఁగాని మఱి • తొల్కునె నిండుఘటంబుభా.

చ॥ పలుమఱు సజ్జనుండు ప్రియ • భాషలెపల్కుఁ గఠోరవాక్యము
ల్బలుకఁ డొకానొకప్పుడవి • పల్కిన గీడునుగాదు నిక్కమే
చలువకువచ్చి మేఘుఁ డొక • జాడను దా వడగండ్ల రాల్చిన
న్శిలలగునోటు వేగిరమె • శీతలనీరము గాక ! భాస్కరా !

ఉ॥ పాపపుఁ ద్రోవవాని కొక • పట్టున మేను వికాస మొందినన్
లోపల దుర్గుణంబె ప్రబ • లుంగద! నమ్మఁగఁ గూడ దాతనిన్
బాపటకాయకున్ నునుపు • పైపయిఁ గల్గినఁగల్గుగాక నే
రూపున దానిలోఁగల వి • రుద్ధపుఁజేదు నశించు భాస్కరా!

ఉ॥ పూనిన భాగ్యరేఖచెడి • పోయినపిమ్మట నెట్టిమానవుం
డైనను వాని నెవ్వరుబ్రి • యంబునఁ బల్కరు పిల్వరెచ్చటన్
దానిది యెట్లొకో యనినఁ • దథ్యము పుష్పము వాడి వాసనా
హీనతనొందియున్నయెడ • నెవ్వరు ముట్టుదురయ్య? భా.

ఉ॥ పూరితసద్గుణంబుగల ♦ పుణ్యున కించుకరూపసంపదల్
దూరములైన వానియెడ ♦ దొడ్డగఁ జూతురు బుద్ధిమంతు లె
ట్లారయ గొగ్గులైన మఱి ♦ యందుల మాధురిఁ జూచికాదె
ఖర్జూరఫలంబులం బ్రియము♦చొప్పడ లోకులు గొంట భా.

ఉ॥ ప్రల్లదనంబుచే నెఱుక♦పాటొకయింతయులేక యెచ్చటన్
బల్లిదుఁడైన సత్ప్రభు న♦బద్ధములాడినఁ ద్రుంగిపోదు, రె
ట్లల్లసభాస్థలిం గుమతు♦డై శిశుపాలుఁడు దంతవక్త్రుఁడున్
గల్లలు కృష్ణునిం బలికి♦కాదె హతంబగుటెల్ల భాస్కరా! 69

ఉ॥ ప్రేమనుగూర్చి యల్పునకుఁ ♦ బెద్దతనంబును దొడ్డవానికిం
దా మతితుచ్ఛపుంబని నెదం బరికింపక యీయరాదుగా;
వామకరంబుతోడఁ గుడు♦వం గుడిచేత నపానమార్గమున్
దోమఁగవచ్చునే మిగులఁ ♦ దోచనిచేఁతలుగాక భాస్కరా!

చ॥ ఫలమతిసూక్ష్మమైనను నృ♦పాలుఁడు మంచిగుణాఢ్యుఁడైనచో
నెలమి వివేకు లాతని క♦పేక్షయొనర్తు; రదెట్లు చంద్రికా
విలసనమైనఁ దా మనుభ♦వింపఁ జకోరము లాసఁ జేరవే
చలువగలట్టివాఁడగుటఁ ♦ జందురు నెంతయుఁ గోరి భా.

ఉ॥ బంధురసద్గుణాఢ్యుఁ డొక♦పట్టున లంపటనొందియైన దు
స్సంధిఁ దలంపఁ డన్యులకుఁ♦జాలహితంబొనరించుఁగాక శ్రీ
గంధపుఁజెక్క రాగిలుచుఁ♦గాదె శరీరుల కుత్సవార్థమై
గంధములాత్మఁబుట్టఁదఱు♦గంబడియుండుటలెల్ల భాస్కరా !

చ॥ బలముదొలంగుకాలమునఁ ♦ బ్రాభవసంపద లెంతధన్యుఁడు
న్నిలుపుకొనంగనోపఁ; డది♦నిశ్చయ మర్జునుఁ డీశ్వరాదులం
గెలిచినవాఁడుబోయలకుఁ♦గీడ్పడిచూచుచుఁగృష్ణుభార్యలం
బలువుర నీయఁడే నిలుపఁ♦బట్టసమర్థుఁడుగాక భాస్కరా!

చ॥ బలయుతుఁడైనవేళ నిజ♦బంధుఁడు తోడ్పడుగాని యాతఁడే
బలముఁ దొలంగెనేని తన♦పాలిటి శత్రు; వదెట్లు పూర్ణుఁడై జ్వ
లనుఁడు కానఁ గాల్చుతఱి♦సఖ్యముఁజూపునువాయుదేవుఁడా
బలియుఁడు సూక్ష్మదీపమగు♦పట్టుననార్పడెగాలిభాస్కరా!

ఉ॥ బల్లిదుఁడైన సత్ప్రభువు ♦ బాయకయుండినఁగాని రచ్చలోఁ
జిల్లరవారు నూఱుగురు ♦ సేరినఁ దేజము గల్గ దెయ్యెడన్
జల్లని చందురుం డెడసి ♦ సన్నపుఁజుక్కలు కోటియున్న రం
జిల్లునె వెన్నెల జ్జగము♦చీఁకటులన్నియుఁ బాయ భాస్కరా!

చ॥ భుజబలశౌర్యవంతులగు♦పుత్త్రులఁగాంచినవారి కెయ్యెడన్
నిజహృదయేప్సితార్థములు ♦ నిక్కము చేకుఱుఁ గుంతిదేవికిన్
విజయబలాఢ్యుఁ డర్జునుఁడు ♦ వీరపరాక్రమమొప్ప దేవతా
గజమునుదెచ్చి తల్లివ్రత♦కార్యముఁదీర్పఁడెతొల్లిభాస్కరా!

ఉ॥ భూనుతులైన దేవతలు ♦ పూర్వముకొందఱు వావివర్తనల్
మాని చరింపరో యనుచు ♦ మానవులట్లు చరింపఁబోల దం
భోనిధులన్నియుం దనదు♦పుక్కిటఁ బట్టె నగస్త్యుఁడంచు నా
పూనిక కెవ్వఁడోపు నది♦పూర్వమహత్త్వము సుమ్ము భా.

ఉ॥ భూపతి కాత్మబుద్ధి మదిఁ ♦ బుట్టనిచోటఁ బ్రధాను లెంతప్రా
జ్ఞాపరిపూర్ణులైనఁ గొన ♦ సాగదు కార్యము కార్యదక్షులై
యోపిన ద్రోణభీష్మకృప ♦ యోధు లనేకులుగూడి కౌరవ
క్ష్మాపతికార్యమేమయినఁ ♦ జాలిరె! చేయఁగవారు భాస్కరా!

ఉ॥ భూరిబలాఢ్యుఁడైనఁ దల ♦ పోయక విక్రమశక్తిచే సహం
కారమునొందుటల్ తగవుఁ ♦ గాదతఁ డొక్కెడ మోసపోవుఁగా
వీరవరేణ్యుఁ డర్జునుఁడు ♦ వింటికి నే నధికుండనంచుఁ దా
నూరక వింటి నెక్కిడఁగ ♦ నోపఁడు కృష్ణుఁడులేమి భాస్కరా!

ఉ॥ భ్రష్టున కర్థవంతులగు ♦ బాంధవు లెందఱు గల్గినన్ నిజా
దృష్టము లేదు గావున ద♦రిద్రతఁ బాపఁగలేరు; సత్కృపా
దృష్టినినిల్పి లోకుల క♦తిస్థిరసంపదలిచ్చు లక్ష్మి యా
జ్యేష్ఠ కదేటికింగలుఁగఁ ♦ జేయదు తోడనె పుట్టి భాస్కరా!

చ॥ మదిఁ దను నాసపడ్డ యెడ ♦ మంచిగుణోన్నతుఁ డెట్టిహీనుని
న్వదలఁడు మేలుపట్టున న♦వశ్యము మున్నుగనాదరించుఁగాఁ
ద్రిదశవిమానమధ్యమునఁ ♦ దెచ్చి కృపామతి సారమేయము
న్మొదలనిడండె ధర్మజుఁడు ♦ మూగిసురావళిచూడ భాస్కరా!

ఉ॥ మాటలకోర్వఁజాలఁడభి♦మానసమగ్రుఁడు ప్రాణహానియౌ
చోటులనైనఁ దా నెదురు ♦ చూచుచునుండుఁ గొలంకులోపల
న్నీట మునింగినప్పు డతి♦నీచములాడిన రాజరాజు పో
రాటమొనర్చి నేలఁబడఁ ♦ డాయెనె భీమునిచేత భాస్కరా!

ఉ॥ మానవనాథుఁ డాత్మరిపుమర్మ మెఱింగినవాని నేలినం
గాని జయింపలేఁ డరులఁ గార్ముకదక్షుఁడు రామభద్రుఁడా
దానవనాయకున్ గెలువఁ దానెటులోపుఁ దదీయనాభికా
స్థానసుధన్ విభీషణుఁడు తాఁ గని చెప్పకయున్న భా. 83

ఉ॥ మానవుఁడాత్మకిష్టమగు మంచిప్రయోజనమాచరించుచోఁ
గానక యల్పుఁ డొక్కఁ డెదఁ గాదనిపల్కిన వానిపల్కుకై
మానఁగఁ జూడఁ డాపని సమంచితభోజనవేళ నీఁగ కా
లూనిన వంటకంబు దినకుండఁగఁ నేర్చునె నోరు భాస్కరా!

ఉ॥ మానిని చెప్పిన ట్లెఱుకమాలినవాఁ డటుచేసినన్ మహా
హాని ఘటించు నే ఘనునికైన నసంశయ ముర్విఁ గైక కృపా
హీనతఁ బల్కినన్ దశరథేశ్వరుఁ డంగనమాటకై గుణాం
భోనిధి రాముఁ బాసి చని పోవఁడె శోకముతోడ భాస్కరా!

చ॥ మునుపొనరించుపాతకము మోఘముజీవుల కెల్లఁ బూని యా
వెనుకటిజన్మమం దనుభవింపక తీఱదు; రాఘవుండు వా
లిని బడనేసి తా మగుడ లీల యదూద్భవుఁడై కిరాతుచే
వినిశితబాణపాతమున వీడ్కొనఁడే తనమేను భాస్కరా!

ఉ॥ రాకొమరుల్ రసజ్ఞుని దిరంబుగ మన్ననఁ జేసినట్లు భూ
లోకమునందు మూఢుఁ దమలోపల నుంపరు; నిక్కమేకదా!
చేకొని ముద్దుగాఁ జదువు చిల్కను బెంతురెగాక! పెంతురే?
కాకమునెవ్వరైన శుభకారణ సన్మునిసేవ్య భాస్కరా!

ఉ॥ లోకములోన దుర్జనుల లోఁతు నెఱుంగక చేరరాదు సు
శ్లోకుఁడు చేరి సంగవయాఁ జూతురు చేయుదు రెక్కసక్కెముల్
గోకిలఁగన్న చోట గుమిఁగూడి యసహ్యపుఁగూఁతలార్చుచు
న్గాకులు తిన్నవే తఱిమి కాయము తల్లడమంద భాస్కరా!

ఉ॥ లోనుదృఢంబుగాని తను లోభిని నమ్మి యసాధ్యకార్యముల్
కానక పూనునే నతఁడు గ్రక్కున గాలును నోటిపుట్టిపై
పూనవుఁ జెక్కపోవ నొకమాటు బుటుక్కున ముంపకుండునే
తా నొకలోఁతు సంగెడసి దానిఁ దరింపఁగలేక భాస్కరా!

ఉ॥ వంచనయింతలేక యొకవంటి మహాత్ముల నాశ్రయించినం
గొంచెముకాని మేలు సమకూడ దదృష్టములేనివారికిన్
సంచితబుద్ధి బ్రహ్మ ననిశంబును వీపున మోచునట్టి రా
యంచకుఁ దమ్మితూండ్లు దిననాయెఁగదా ఫలమేమి భా.

వట్టుచుఁ దండ్రి యత్యధమవర్తనుఁడైనను గానివానికిం
బుట్టినపుత్త్రకుండు తనపుణ్యవశంబున దొడ్డ ధన్యుఁడౌ
నెట్టన మఱ్ఱివిత్తు మును పెంతయుఁ గొంచెము దానఁ బుట్టు నా
చెట్టు మహోన్నతత్వమును జెందదె శాఖలనిండి భాస్కరా!

చ॥ వలనుగఁ గానలందుఁ బ్రతివర్షమునం బులి నాలుగైదుపి
ల్లలఁగను దూడనొక్కటి నిలంగను ధేనువు రెండుమూఁడునేఁ
డులకటులైన బెబ్బులికుటుంబము లల్పములాయె నాలమం
దలు గడువృద్ధిఁ జెందవె యధర్మముధర్మముఁ దెల్ప భా.

చ॥ వలవదు క్రూరసంగతి య•వశ్య మొకప్పుడు సేయఁబడ్డచోఁ
గొలఁదియెకాక యెక్కువలు•గూడవు తమ్ములపాకులోపలం
గలసిన సున్నమించుకయ•కాక మఱించుక యెక్కువైన చో
నలుగడఁ జుఱ్ఱుచుఱ్ఱుమని•నాలుక పొక్కక యున్నె భాస్కరా!

ఉ॥ వానికి విద్యచేత సిరి • వచ్చె నటంచును విద్య నేర్వఁగాఁ
బూనినఁ బూనుఁగాక తన•పుణ్యముచాలక భాగ్యరేఖకుం
బూనఁగనెవ్వఁడోపు సరి•పో; చెవిపెంచునుగా కదృష్టతా
హీనుఁడు కర్ణభూషణము • లెన్న గణింపగనోపు భాస్కరా!

ఉ॥ సంతతపుణ్యశాలి నొక•జాడను సంపద వాసిపోయి తా
నంతటఁబోక నెట్టుకొని•యప్పటియట్లు వసించియుండు, మా
సాంతములందుఁ జందురుని • సన్నికళల్ పెడఁబాసిపోయినం
గాంతివహింపఁ డోటు తిరు•గంబడి దేహమునిండ భాస్కరా!

చ॥ సకలజనప్రియత్వము ని•జంబుగఁ గల్గిన పుణ్యశాలి కొ
క్కొకయెడ నాపదైనఁ దడ•వుండదు వేగమె పాసిపోవుగాఁ
యకలుషమూర్తియైన యమృ•తాంశుఁడు రాహువు తన్ను
మ్రింగినం, దకటకమూనియుండఁడె? దృ•ఢస్థితినెప్పటియట్ల భా.

ఉ॥ సన్నుతకార్యదక్షుఁ డొక•చాయ నిజప్రభ యప్రకాశమై
యున్నపుడైన లోకులకు • నొండొకమేలొనరించు సత్వసం
పన్నుఁడు భీముఁడాద్విజుల•ప్రాణము కావఁడె యేకచక్రమం
దెన్నికఁగా బకాసురుని • నేపున రూపడఁగించి భాస్కరా!

చ॥ సరసగుణప్రపూర్ణునకు ♦ సన్నపుదుర్గుణ మొక్కవేళయం
దొరసిన నిట్లు నీకుఁదగునో యని చెప్పిన మానఁనేర్చుఁగా
బురద యొకించుకంత తముఁ ♦ బొందినవేళలఁ జిల్లవిత్తుపై
నొరసిన నిర్మలత్వమున ♦ నుండవె నీరములెల్ల భాస్కరా! 98

చ॥ సరసదయాగుణంబుగల ♦ జాణమహింగడునొచ్చియుండియుం
దఱుచుగ వాని కాసపడి ♦ డాయగవత్తురు లోకులెట్లనం
జెఱకురసంబు గానుగను ♦ జిప్పిలిపోయినమీఁదఁ బిప్పియై
ధరఁబడియున్నఁ జేరవె ము ♦ దంబున జీమలు పెక్కు భా.99

ఉ॥ సారవివేకవర్తనల ♦ సన్నుతికెక్కినవారిలోపలం
జేరినయంత మూఢులకుఁ ♦ జేపడ దానడ; యెట్లు లన్నఁగా
సారములోన హంసముల ♦ సంగతినుండెడి కొంగపిట్ట కే
తీరునఁ గల్గనేర్చును ద ♦ దీయగతుల్ దలపోయ భాస్కరా!

ఉ॥ స్థానము తప్పివచ్చునెడఁ ♦ దా నెటువంటి బలాఢ్యుఁడైన నిజ
స్థానికుఁడైన యల్పునిక ♦ తంబుననైన నను మోసపోవుఁగా
కానలలోపలన్ వెడలి ♦ గంధగజం బొకనాఁడు నీటిలోఁ
గానక చొచ్చినన్ మొసలి ♦ కాటునలోఁబడదోటు భాస్కరా!

చ॥ సిరిగలవాని కెయ్యెడలఁ ♦ జేసిన మేలది నిష్ఫలం బగున్
నెఱిగుఱిగాదు పేదలకు ♦ నేర్పునఁ జేసిన సత్ఫలం బగున్
వఱపున వచ్చి మేఘుఁడొక ♦ వర్షము వాడిన చేలమీఁదటం
గురిసినఁగాక యంబుధులఁ ♦ గుర్వగ నేమి ఫలంబు భాస్కరా!

చ॥ సిరివలెనేని సింహగుహ•చెంత వసించినఁ జాలు సింహముల్
కరుల వధింపఁగా నచట•గల్గును దంతచయంబు ముత్యముల్
హరువుగ నక్కబొక్కకడ • నాశ్రయమందిన నేమిగల్గెడుం
గొరిసెలు దూడతోకలును • గొమ్ములు నెమ్ములుగాక భా.

చ॥ స్థిరతరధర్మవర్తనఁ బ్రసిద్ధికి నెక్కినవాని నొక్క ము
ష్కరుఁడతినీచవాక్యములఁ•గాదనిపల్కిన నమ్మహాత్ముఁడుం
గొఱతవహింపఁడెయ్యెడ; న•కుంఠితపూర్ణసుధాపయోధిలో
నరుగుచుఁగాకి రెట్టయిడి•నందున నేమికొఱంత? భాస్కరా!

చ॥ స్ఫురతరకీర్తిమంతులగు • పుత్రులఁగాంచినఁగాక మూఢము
ష్కరులఁ గనంగఁ దేజ•ములు గల్గవుగా? మణికీలితాంగుళా
భరణము లంగుళంబుల శు•భస్థితిఁ బెట్టినఁగాక గాజుటుం
గరములు పెట్టినందున వి•కాసముగల్గునటయ్య? భాస్కరా!

ఉ॥ సేనగవాంఛితాన్నము భు•జింపఁగలప్పుడు కాక లేనిచో
మేనులుడస్సియుంటనిజ•మేకద దేహుల కగ్నిహోత్రుఁడౌ
నే నిజభోజ్యముల్ గుడుచు•నేనియుఁ బుష్టివహించు లేనినాఁ
డూనివిభూతిలోనడఁగి•యుండఁడెఁ దేజముతప్పి భాస్కరా!

ఉ॥ హాళినిజప్రబుద్ధి తిర•మైనవిధంబునఁ బెట్టుబుద్ధు లా
వేళల కంతెకాని మఱి•వెన్కకు నిల్వవు; హేమకాంతి యె
న్నాళులకుండుఁగాని యొక•నాఁడుపదంపడి సానఁబట్టినన్
దాళుకయుండునే యినుప•తాటకుఁజాయలుపోక భాస్కరా!

ఉ॥ హీనకులంబునందు జని • యించినవారికి సద్గుణంబు లె
న్నేనియుగల్గియున్ననొక • నేరము చెందకపోదు ; పద్మముల్
భానుతిఁగాంచియున్ బురదఁ • బుట్టుటవల్ల సుధాకరోదయం
బైన నసహ్యమొందవె • ప్రియంబునఁజూడఁగలేక భాస్కరా!

ఉ॥ ఇంచుక నేర్పుచాలక వి • హీనతఁజెందిన నాకవిత్వముఁ
మించువహించె నీకతన • మిక్కిలి యెట్లనఁ దోలుబొమ్మలఁ
మంచివివేకివాని తెర • మాటుననుండి ప్రశస్తరీతి నా
డించిన నాడవే జనుల • డెందము నింపవె ప్రీతి భాస్కరా!

సంపూర్ణము.